క్లుప్తంగా

స్త్రీ శక్తి పథకం ప్రారంభం

గుమ్మలక్ష్మీపురం(కురుపాం): కురుపాం మండల కేంద్రంలోని రావాడ జంక్షన్ వద్ద స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం ప్రారంభించి, జెండా ఊపి ఆర్టీసీ బస్సును ఆరంభించారు. మహిళలంతా ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులు చూపించి, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.

హడ్డుబండి ఆశ్రమ పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డు

సీతంపేట: మండలంలోని హడ్డుబంగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. ఈ మేరకు విజయవాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా హెచ్ఎం బి. ఉమావాణి శుక్రవారం అవార్డు అందుకున్నారు. దీంతో హెచ్ఎంను పలువురు అభినందించారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం రేపు

జియ్యమ్మవలస: మండలంలోని పెదమేరంగి కూడలిలో ఉన్న తిరుమలసాయి పాఠశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెంకటరమణ ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డులు వెంట తెచ్చుకోవాలన్నారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు.

ఆర్ఎస్‌కేల్లో వివరాలు అందించండి

పాలకొండ రూరల్: పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలకు సంబంధించి నగదు జమకాని రైతులు సమీప రైతుసేవా కేంద్రాల్లో వివరాలు అందించాలని వ్యవసాయశాఖ ఎ.డి కె.రత్నకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో గల సేవా కేంద్రాల వద్ద ఈకేవైసీ పెండింగ్, ఎన్‌పీసీ లింక్ చేయని రైతుల జాబితాలను ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. అర్హత ఉన్న వారికి పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ



గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం: స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం ఆవిష్కరించి, నివాళులర్పించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా దీనిని రెవెన్యూ ఉద్యోగులు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.తహసీల్దారు ఎస్. శేఖర్, ఆర్ఐ శివ పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



గర్భిణులకు పాలు, పండ్లు అందజేస్తున్న జీసీసీ మేనేజర్ రాము

గుమ్మలక్ష్మీపురం: స్థానిక వైటీసీలోని గిరిశిఖర గ్రామాల గర్భిణుల వసతిగృహంలో వసతి పొందుతున్న గర్భిణులకు గుమ్మలక్ష్మీపురం జీసీసీ బ్రాంచ్ మేనేజర్ ఎస్.రాము, సిబ్బందికి కలిసి పౌష్టికాహారం శుక్రవారం అందజేశారు. గర్భిణుల ఆరోగ్యమే ప్రధానంగా పాలు, పండ్లు, బూస్ట్ వంటివి అందజేసినట్లు తెలిపారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



పుస్తకాలు, జామెట్రీ బాక్సులు అందుకున్న విద్యార్థులతో లుంబూరు యువత

పాలకొండ రూరల్: సొంత ప్రాంతాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని లుంబూరు యువత పిలుపునిచ్చారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు శ్రీ పట్టాభిరామ సేవా సంఘ సభ్యులు, పూర్వ విద్యార్థులు సమకూర్చిన నోట్ బుక్స్, జామెట్రీ బాక్సులు, పెన్నులు, పుస్తకాలు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువుల వ్యాన్ పట్టివేత



పట్టుబడిన పశువుల వ్యాన్

సీతంపేట: ఒడిశా నుంచి రాజాం ప్రాంతానికి అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యాన్‌ను శుక్రవారం సీజ్ చేసినట్లు ఎస్సై వై. అమ్మన్నరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక వారపు సంతవద్ద తనిఖీలు చేపడుతుండగా.. వ్యాన్ పట్టుబడిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



పాలకొండ: సబ్ కలెక్టర్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్



వీరఘట్టం: బిటివాడ హైస్కూల్‌లో పిరమిడ్ ఆకారంలో ఏర్పడిన విద్యార్థులు



వీరఘట్టం: వెలుగు కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న సిబ్బంది



గుమ్మలక్ష్మీపురం(కురుపాం): కురుపాం కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న జడ్జి సౌమ్యజోస్పిన్



సీతంపేట: జెండా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామీణ ప్రాంతాల్లోని సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. అనంతరం బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కల్పించడంలో స్వాతంత్ర్య సమరయోధుల కృషిని కొనియాడారు. ఎంతోమంది మహానుబావుల ప్రాణత్యాగ ఫలితమే మనం ఇప్పుడు అనుభవిస్తున్న స్వేచ్ఛా జీవితమని, ప్రతిఒక్కరూ దేశ స్వాతంత్ర్య సాధనకు అశువులు బాసిన మహనీయుల త్యాగాలను మరువకూడదన్నారు. వారి ఆశయ సాధనకు అనుగుణంగా జీవించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. –పాలకొండ, కురుపాం నెట్‌వర్క్



గుమ్మలక్ష్మీపురం తహసీల్దారు కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి, తహసీల్దారు శేఖర్



పాలకొండ: రెవెన్యూ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి



గరుగుబిల్లి ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ రామారావు, ఎంపీడీవో పైడితల్లి



గుమ్మలక్ష్మీపురం: ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ దీనమయ్య



జియ్యమ్మవలస రూరల్: చినమేరంగి సీహెచ్‌సీలో జాతీయ జెండా ఎగురవేస్తున్న వైద్యారోగ్య సిబ్బంది



కొమరాడ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, తదితరులు



సీతంపేట: ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నృత్యం చేస్తున్న బాలికలు



భామిని: త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీపీ తోట శాంతికుమారి, ఎంపీడీఓ వసంతకుమారి



గరుగుబిల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో త్రివర్ణ పతాకాలతో బోధనా సిబ్బంది, విద్యార్థులు



కొమరాడ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శెట్టి శ్యామల



జియ్యమ్మవలస: బిత్రపాడు గ్రామ సచివాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలు



వీరఘట్టం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న వేడుకలో పాల్గొన్న తహసీల్దార్, సిబ్బంది



పాలకొండ రూరల్: ఓని పాఠశాల కార్యక్రమంలో వైఎస్ఎంపీపీ, వైఎస్సాసీపీ మండలాధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు

● గాజుల అలంకరణలో జ్ఞాన సరస్వతి..

శ్రావణ శుక్రవారం సందర్భంగా నక్కలపేటలోని జ్ఞానసరస్వతి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు పర్రి ప్రసాద్ అమ్మవారిని గాజులతో అలంకరించారు. అనంతరం మహిళలు సాముహిక కుంకుమార్చనలు చేపట్టారు.
– పాలకొండ రూరల్



విశ్రాంతి భవనం ప్రారంభం

భామిని: మండలంలోని బత్తిలి కాలనీ కూడలిలో నూతనంగా నిర్మించిన విశ్రాంతి భవనాన్ని సర్పంచ్ టింగ శాంతికుమారి, ఎంపీటీసీ సభ్యుడు టింగ అన్నాజీరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రయాణికుల కష్టాలను గుర్తించి విశ్రాంతి భవనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బొమ్మాలి జగన్నాథం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జోరుగా వరినాట్లు

పాలకొండ రూరల్: మండలంలో వరినాట్లు జోరుగా సాగుతుండడంతో దాదాపు చివరి దశకు చేరుకున్నాయి. కొద్ది రోజులుగా వాతావరణం అనుకూలించడంతో మండల పరిధిలోని లుంబూరు, ఓని, గుడివాడ, రుద్రిపేటతో పాటు మరికొన్ని గ్రామాల్లో ఉడుపులు చేపడుతున్నారు. ఇదిలా ఉంటే ఇటీవల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపేందుకు మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయశాఖ ఎ.డి కె. రత్నకుమారి సూచించారు.

ఓని గ్రామ సమీపంలో ఉడుపులో నిమగ్నమైన వ్యవసాయ కూలీలు



ఆలయాల్లో శ్రావణ శోభ



వీరఘట్టం: కోటదుర్గ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు



భామిని: సంతోషిమాత ఆలయంలో బారులుతీరిన భక్తులు

శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. వీరఘట్టం, భామిని మండలాల్లోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. వీరఘట్టం కోటదుర్గమ్మ, పైడితల్లి ఆలయాల్లో ప్రముఖ యజ్ఞకర్త ఎస్‌వీఎల్ఎన్ శర్మయాజీ ఆధ్వర్యంలో.. బత్తిలి సంతోషిమాత ఆలయంలో ప్రధానార్చకుడు లలిత ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. – వీరఘట్టం/భామిని

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాలకొండ / కురుపాం
9951602844, 9010204441
Office mail : vzmadvt@gmail.com